# నాకొక కథ చెప్పు

## చదవడానికి నియమించినవి #24

VI. మూడవ పస్కా నుండి యేసు బేతనియకు వచ్చువరకు (కొనసాగింది).

P. పెరయా ప్రాంతపు పరిచర్య (కొనసాగింది).

3. ప్రభువు పరిసయ్యుని యింటికి పిలువబడ్డారు–విందులను గూర్చి మూడు సమయోచితమైన పాఠాలు (లూకా 14:1–24).
   ఎ. అణకువపై పాఠం (లూకా 14:7–11).
   బి. స్వార్థరాహిత్యం మీద పాఠం (లూకా 14:12–14).
   సి. గొప్ప విందును గూర్చిన ఉపమానం (లూకా 14:16–24).
4. జనసమూహాలు ప్రభువును వెంబడించారు–మరియు ఒక ప్రాముఖ్యమైన పాఠం (14:25–35).
5. సుంకరులు పాపులు ప్రభువును వెంబడించారు మరియు ఒక్క పాఠం చెప్పడానికి మూడు కథలు (లూకా 15:1–32).
   ఎ. తప్పిపోయిన గొర్రె ఉపమానం (లూకా 15:3–7).
   బి. పోగొట్టుకొనిన నాణ్యపు ఉపమానం (లూకా 15:8–10).
   సి. తప్పిపోయిన కుమారుని ఉపమానం (లూకా 15:11–32).
6. శిష్యులు ప్రభువును వెంబడించారు – అవినీతిపరుడగు గృహనిర్వాహకుని ఉపమానం (లూకా 16:1–13).
7. పరిసయ్యులు ప్రభువును కనిపెడుతున్నారు – ధనవంతుడు లాజరును గూర్చిన ఆకర్షణీయమైన ఉపమానం (లూకా 16:14–31).

### పరిచయం

"నాకొక కథ చెప్పు" అని అడిగించుకోని తల్లిదండ్రులు ఎవరుంటారు? "మాకొక కథ చెప్పండి డాడి" అని కొన్ని రోజుల క్రితం నా పిల్లలు అడిగినట్టుగా అనిపిస్తుంది. నా మనుమరాలు, రేచల్‌తో నేను ఉన్నప్పుడు, ఆమె నా ఒడిలోనికి ఎక్కి "నా కొక కథ చెప్పు" తాతా అని అడిగింది.

మనలో ఎక్కువ మంది కథలంటే యిష్టపడతారు. వాటిని చెప్పడానికి ప్రభువు యిష్టపడతారు. ఎక్కువగా ఇష్టపడే, ఎక్కువగా జ్ఞాపకముండే ఉపదేశం కథల రూపంలో చెప్పబడింది. ఈ కథలను మనం "ఉపమానము"లంటాం.[1] "ప్రభువు చెప్పిన ఉపమానాల్లో బహుగా గుర్తింపబడినవి"[2] ఆయన పెరయ పరిచర్యలో చెప్పినవే.[3] ఈ పాఠంలో ఒకటి గమనించదగిన వర్తింపు కలిగియుంది. ఉపమానాల్లో ఎక్కువ భాగం ప్రత్యక్షంగాగాని

పరోక్షంగాగాని పరిసయ్యులకు చెందినవై యుంటాయి (లూకా 14:1; 15:2; 16:14లను చూడు).

ప్రభువైన యేసు దాదాపు ఏ అంశమైనా తీసికొని - దాన్ని గూర్చి ఒక ఉపమానం చెప్పగలరు - అది ముఖ్యమైన సందేశమున్న కథయైయుంటుంది. ఈ పాఠంలో, గొప్ప విందులు, గొర్రెలు, నాణ్యములు, కుటుంబ జీవితం, వ్యాపార లావాదేవీలు, ఈ జీవితం తరువాత బ్రదుకు అనే వాటిని గూర్చి సయితం ఆయన కథలు చెప్పినట్టు మనం చూడగలం.

## విందు సమయాల్లో ఎలా మసలుకోవాలో నాకొక కథ చెప్పు (లూకా 14:1-24)

ప్రభువు గలిలయలో పరిసయ్యునితోను (లూకా 7:36–50), యూదయలో మరియొక పరిసయ్యునితోను (లూకా 11:37–54) భోజనం చేశారు. ఇప్పుడు పెరయలో[4] యింకొక పరిసయ్యుని యింట భోజనానికి ఆహ్వానించబడ్డారు (లూకా 14:1, 12ఎ చూడు). ఆలాటి ఆహ్వానం అంగీకారాలు దాఖలు చేయబడినవాటిలో యిది మూడవది, చివరిదియునైయుంది.[5]

పరిసయ్యుల యిండ్లలో క్రీస్తువారి గత అనుభవాలను మనం చదివినప్పుడు, అలా ఆతిథ్యం చేసినవారి ఉద్దేశాలు ఏమైయుంటాయో మనం ఊహించాం. ఈ సారి మనం ఊహించ పనిలేదు. లూకా ఆ విషయాన్ని యిలా తెలియజేస్తున్నాడు: “విశ్రాంతి దినమున ఆయన భోజనము చేయుటకు పరిసయ్యుల అధికారులలో ఒకని యింటిలోనికి వెళ్లినప్పుడు, ఆయన ఏమి చేయునో అని వారాయనను కనిపెట్టుచుండిరి” (లూకా 14:1; లూకా 11:53, 54లను చూడు). సబ్బాతును గూర్చిన వారి పారంపర్యాలను ఆయన ఉల్లంఘించునేమోయని “వారాయనను కనిపెట్టుచుండిరి.”

ఆ భోజనము దగ్గరే, “జలోదర రోగము గల యొకడు ఆయన యెదుట ఉండెను.” (లూకా 14:2). (జలము = నీరు - ఉదరము = కడుపు) - నీళ్ల కడుపు అనే ఒక రోగముతో అతడు బాధపడుతున్నాడు.[6] గుండెకు నీరు ఎగదన్ని హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే సింటమ్స్‌లో యిది ఒకటి.[7] ఈలాటి వ్యక్తిని ప్రభువు సబ్బాతు దినాన బాగు చేస్తారో లేదో కనిపెట్టడానికే వారతనిని అక్కడకు తెచ్చియున్నారు.

అప్పుడైతే ఆయన తన శత్రువులను ఆశ్చర్యపరచేలా ఒక సవాలు విసిరారు: “-విశ్రాంతి దినమున స్వస్థపరచుట న్యాయమా కాదా?” (3 వ.; మార్కు 3:4 చూడు). ఆయన ముందుగా ఉపయోగించిన దాన్ని పోలిన వాదాన్ని యిక్కడ ఉపయోగించారు (మత్తయి 12:11 చూడు). బిడ్డనే గాని[8] లేక జంతువునే గాని గుంటలోనుండి (బావిలోనుండి)[9] సబ్బాతు దినాన తప్పించుట న్యాయమా కాదా అనేదాని మీద ఆయన వాదన ఆధారపడింది (5 వ.). ఆయన వాదనను యిలా చెప్పవచ్చు: “నీళ్లలో (బావిలో) నుండి మీ పిల్లలను బయటికి సబ్బాతు దినాన లాగడం న్యాయమే అయినప్పుడు, దేవుని పిల్లల్లో ఒకని నీటి రోగం నుండి సబ్బాతు దినాన ఆ నీటిని తొలగించడం న్యాయం కాదా?” నాల్గవ వచనం యిలా అంటుంది: “ఆయన అడిగిన ప్రశ్నకు జవాబు

యివ్వలేక వారూరకుండిరి. అప్పుడాయన వానిని చేరదీసి స్వస్థపరచి" పంపివేసెను.

**నిజముగా వినయంగలవారై ఉండుడి (14:7-11)**

ఈ సమయాన్ని సమయోచితమైన పలు పాఠాలను బోధించడానికి క్రీస్తువారు ఉపయోగించుకున్నారు. అవన్నీ భోజనపు విందు అనేదానికి సంబంధించినవే. వచ్చిన అతిథులందరు గౌరవపదమైన స్థానాలను కోరుకొనడం ప్రభువు గమనించారు (7 వ.; మత్తయి 20:21; 23:6లను చూడు).[10] బహు హీనమైన చోటును కోరుకొనడం జ్ఞానయుక్తమైయుంటుందని ఆయన సలహా యిచ్చారు (8-10 వచనాలు). ఇది ఉపమానమని పిలువబడింది, ఎందుకంటే-జీవితంలోని అన్ని కోణాలకు వర్తించేలా ప్రభువు దీనిని తెలిపారు: "తన్ను తాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గింపబడును; తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడునని చెప్పెను" (11వ.; లూకా 18:14; మత్తయి 23:12లను చూడు).

**నిజముగా ఆతిథ్యము చేయువారై ఉండుడి (14:12-14)**

తనకు ప్రత్యుపకారం చేయగల, చేయు వారికి ఆతిథ్యం చేయడంలో ఏ విశేషము లేదని క్రీస్తువారు తన్ను ఆహ్వానించిన వానికి తెలియజేశారు (12 వ.). ఆయన ఆ పరిసయ్యునితో యిలా అన్నారు: "-నీవు పగటి విందైనను రాత్రి విందైనను చేయునప్పుడు, నీ స్నేహితులనైనను నీ సహోదరులనైనను నీ బంధువులనైనను ధనవంతులగు నీ పొరుగువారినైనను పిలువవద్దు. అయితే నీవు విందు చేయునప్పుడు బీదలను అంగహీనులను కుంటివాండ్రను గ్రుడ్డివాండ్రను పిలువుము. నీకు ప్రత్యుపకారము చేయుటకు వారికేమియు లేదు గనుక నీవు ధన్యుడవు" (12బి-14ఎ).[11] ప్రభువు తన్ను పిలిచినవానికి మాత్రమే గాకుండ, మన స్నేహితులకు లేక మన "సాటివారికి" "ఆతిథ్యం" చేసే వారికందరికి, ఆయన ఈ పాఠాన్ని ఉద్దేశించారు (మత్తయి 5:46, 47; లూకా 6:32, 33లను చూడు).

**నిజముగా విధేయుడవైయుండు (14:15-24).**

"నీతిమంతుల పునరుత్థానమందు" నిజముగా ఆతిథ్యం చేసినవారు ప్రత్యుపకారం పొందుతారు[12] (14బి వ.). రానున్న మెస్సీయ రాజ్యాన్ని సూచిస్తూ,[13] అతిథులలో ఒకడు యిలా తన ఆశ్చర్యాన్ని వ్యక్తపరచాడు: "-దేవుని రాజ్యములో భోజనము చేయువాడు ధన్యుడని" ఆయనతో చెప్పగా (15 వ.), గొప్ప విందును గూర్చిన ఒక ఉపమానంతో ప్రభువు ప్రత్యుత్తరమిచ్చారు.[14] ఆహ్వానించబడినా హాజరుకాలేనందుకు సాకులు చెప్పారు (16-21 వచనాలు) గనుక ఆ విందు యజమానుడు తనతో భోజనము చేయునట్లు అయోగ్యులకు[15] ఆహ్వానం పంపాడు (21-23 వచనాలు 13 వచనంతో పోల్చి చూడు).

ఈ ఉపమానం నుండి చాలా పాఠాలు తీసికోవచ్చు. అయితే ఈ ఉపమానం చెప్పుటలో ప్రభువు యొక్క ప్రాథమిక ఉద్దేశం 24వ వచనంలో కనుగొంటాం.

యజమానుడు బానిసకు ఈ సంగతి తెలియజేశాడు: "ఏలయనగా పిలువబడిన ఆ మనుష్యులలో ఒకడును నా విందు రుచిచూడడని మీతో చెప్పుచున్నాను." సందర్భంలో, దాని అర్థమేమంటే, "దేవుని రాజ్యంలో భోజనం చేస్తామని అనుకునే మీలో అనేకులు అందులో పాల్గొనరని" దాని అర్థం. వారు దేవుని ఆహ్వానాన్ని నిరాకరించారు. తన కుమారుని రాజ్యంలో భాగంగా ఉండడానికి దేవుని ఆహ్వానానికి వారు తమ చెవులు మూసికొన్నారు. యేసును దేవుని కుమారునిగా వారు త్రోసి వేశారు.

ఆ ఉపమానంలో మనకందరికి పాఠం ఉంది: దేవుడు నిన్ను ఆహ్వానించినప్పుడు, ఆయన కుమారుడు నిన్ను పిలిచినప్పుడు (మత్తయి 11:28) సాకులు చెప్పకు. ఆయన ప్రేమకు వెంటనే స్పందించు! అప్పుడు, కేవలం అప్పుడు మాత్రమే, ఆత్మసంబంధమైన ఆయన విందులో పాల్గొనడానికి అనుభవించే నిరీక్షణకు అర్థముంటుంది (ప్రకటన 3:20 చూడు).

## ఇండ్లు కట్టడం, యుద్ధాలు చేయడాన్ని గూర్చిన కథలను చెప్పు (లూకా 14:25-35)

ఆరంభ గలిలయ పరిచర్యలో జనసమూహాలు ప్రభువైన యేసును వెంబడించారు (మత్తయి 4:25). ఇప్పుడు పెరయలో "బహు జనసమూహములు" ఆయనను వెంబడిస్తున్నాయి (లూకా 14:25). మెస్సీయకు సంబంధించిన ఉత్సాహం కట్టబడుతునే ఉంది.[16] ఉత్సాహపూరితమైన, స్థిరములేని మూకకు శిష్యులైయుండే అర్హత ఎలాటిదో నొక్కి చెప్పడం ప్రభువు వారికి అవసరంగా తోచినట్టుంది (26, 27 వచనాలు).[17]

"విలువను లెక్కించడా"న్ని గూర్చి ఆయన రెండు ఉదాహరణలిచ్చారు: ఒక గోపురం కట్టకముందు చక్కగా లెక్కచూచుకొనే అవసరముంది (28–30 వచనాలు), యుద్ధానికి వెళ్ళేముందు కూడా లెక్కచూచుకోవలసి యుంటుంది[18] (31, 32 వచనాలు). ఆ తరువాత ఆయన శిష్యులుగా ఉండదగిన మూల్యాన్ని గూర్చి ఆయన తిరిగి నొక్కి చెప్పారు (33 వ.),[19] ఆయన యింతకు ముందు ఉపయోగించిన "ఉప్పు" ఉదాహరణను తిరిగి ఉపయోగించారు. ఆయనను వెంబడించడం వారికి మంచిది, అయితే అవసరమైన త్యాగం చేయడానికి వారు యిష్టపడక పోతే, వారు దాని సారం పోగొట్టుకున్న ఉప్పులా దేనికిని పనికి రానివారైయుంటారు (34, 35 వచనాలు; మత్తయి 5:13; మార్కు 9:50లను చూడు).

## పోయిన గొర్రెలను, నాణ్యాలను, బాలురను ఎలా కనుగొనవలెనో నాకు కథలు చెప్పుము (లూకా 15:1-32)

ప్రభువు మాటలు వింటున్న వారిలో "సుంకరులు, పాపులు" ఉన్నారు (1 వ.; లూకా 7:34 చూడు). అందరు పాపము చేసినవారైయున్నందున "పాపులు" అనే మాట మనకు వింతగాతోచవచ్చు (రోమా. 3:23). అయితే, లోకం చేత పాపులుగా

ఎంచబడినవారు లేక ప్రత్యేకంగా పరిసయ్యులచే అలా పేరుపెట్టబడినవారు.

సమాజము చేత తృణీకరించిన వారికి ప్రభువు దూరంగా పోలేదు సరిగదా, ఆయన వారితో భోజనం కూడ చేశారు (మత్తయి 9:10, 11 చూడు).[20] దీనితో పరిసయ్యులును శాస్త్రులును సణుగసాగారు; "–ఇతడు పాపులను చేర్చుకొని వారితో కూడ భోజనము చేయుచున్నాడని చాల సణుగుకొనిరి" (లూకా 15:2). హృదయ కఠినుల ఫిర్యాదు – బహుగా ఎరుగబడిన మూడు ఉపమానాలు చెప్పడానికి హేతువయ్యాయి.

## తప్పి పోయి దొరికిన (15:1–24)

ఒక గొర్రెను పోగొట్టుకొనిన కాపరి తిరిగి దానిని కనుగొనినప్పుడు ఆనందించిన కథను క్రీస్తువారు చెప్పారు (3–6 వచనాలు).[21] "అటువలె మారు మనస్సు అక్కరలేని తొంబది తొమ్మిదిమంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషము కంటె మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును" అని ఆయన తెలిపారు (7 వ.).[22] తరువాత ఒక నాణెమును పోగొట్టుకొనిన స్త్రీ, దానిని కనుగొనినప్పుడు ఆనందించిన సంగతి కూడ ప్రభువు తెలిపారు (8, 9 వచనాలు).[23] "అటువలె మారుమనస్సు పొందు ఒక పాపి విషయమై దేవుని దూతలయెదుట సంతోషము కలుగునని మీతో చెప్పుచున్నాననెను" (10 వ.). అటు తరువాత ఆయన తప్పిపోయిన[24] కుమారుని కథను తెలిపారు.[25]

ఈ ప్రియమైన కథను గూర్చి జాన్ ఎఫ్ కార్టరు యిలా వ్రాశాడు:

> పాపమువలన చితికిపోయి నిరాశా తీరానికి చేరుకున్న అనేక వేల జీవితాలు దేవుని కనికరము మీద తమ్మును తాము పడవేసికొనడానికి యిది ప్రేరేపించింది; అలా చేయడం వలన – క్షమాపణను, దైవికమైన అంగీకారాన్ని వారు ఎరిగి యుండడం మాత్రమే గాక, జయజీవితం కొరకు కావలసిన శక్తిని సయితం వారు కనుగొనగలిగారు.[26]

తప్పిపోయిన కుమారుడు చివరిగా తిరిగివచ్చినప్పుడు, గొప్ప ఆనందం యింట నెలకొన్నది (24 వ.).

## మండిపడి తప్పిపోవడం (15:25–32)

తప్పి పోయిన కుమారుని కథ చెప్పడంలో, తాను తిరిగి వచ్చాడనే సంతోషంతో తరచుగా మనం ముగించుతాం; సహజమైన క్లైమాక్స్‌ను అది కథకు యిస్తుంది. అయినా, ప్రభువు అంతటితోనే దాన్ని ముగించలేదు. ఆ సంతోషాన్ని పెద్దకుమారుని వ్యతిరేకతతో తారతమ్యం చూపడంలోనే నిజమైన అసలైన పాయింటు ఉంది (25–30 వచనాలు).[27] పెద్ద కుమారుడు పరిసయ్యులకు పోలికగా చూపబడ్డాడు – మరియు నశించిన వారిపట్ల లక్ష్యంలేని, ప్రభువు నొద్దకు వారు తిరిగి వచ్చినప్పుడు ఎక్కువగా ఆనందించలేని వారిని

పోలి ఉన్నాడు. మనకు ఉండవలసిన స్వభావము తండ్రి పెద్ద కుమారునికి తెలిపిన మాటలవంటిదై యుండాలి: మనం "సంతోషించి ఆనందించాలి" ఎందుకంటె ఒక ప్రశస్తమైన ఆత్మ "చనిపోయి తిరిగి బ్రదికెను, తప్పిపోయి దొరికెను" (32 వ.).

## డబ్బును ఎలా ఉపయోగించాలో కథ చెప్పు

## (లూకా 16:1-13)

### దుర్నీతితో కూడిన గృహనిర్వాహకత్వం (16:1–9)

తరువాత, ప్రభువు తన శిష్యులవైపు తిరిగి (1 వ.) యథార్థతలేని గృహనిర్వాహకుని గూర్చి ఒక ఉపమానం చెప్పారు.[28] "గృహనిర్వాహకుడంటే," మరియొకని "సొత్తుపై అజమాయిషీ చేసేవాడు" అని అర్థం (లూకా 12:41–48; 1 కొరింథీ. 4:2లను చూడు).

ఈ గృహనిర్వాహకుని గూర్చిన ప్రభువు ఉపమానం చాలా అరుదైనది. పైకి మాత్రం నిర్లక్ష్య స్వభావాన్ని గొప్ప చేసేదిలా కన్పిస్తుంది.[29] ఈ గృహనిర్వాహకుడు తనకు అప్పగించిన డబ్బును దుర్వినియోగం చేశాడు (1 వ.) గనుక ఉద్యోగ బాధ్యతలనుండి తొలగింపబడబోతున్నాడు (2 వ.).[30] అతడు వెంటనే తన యజమానుని బాకీదార్లను పిలిచి, వారి అప్పుల భారాన్ని అతడు తగ్గించాడు (5–7) అతడు తొలిగించబడిన పిమ్మట వారి స్నేహాన్ని పొందుటకు ఆ పనిచేశాడు (4 వ.). తాను యుక్తిగా నడుచుకొనుట వాని యజమానుడు చూచి మెచ్చుకున్నాడు (8 వ.).[31]

కపట ప్రవర్తనను తప్పుడు గృహనిర్వాహకత్యాన్ని క్రీస్తు ప్రభువు మెచ్చుకున్నారా? లేనేలేదు సుమా (16, 17 గమనించు). ఆయన చెప్పదలచుకున్న పాయింటు 8వ వచనం చివరిలో కన్పిస్తుంది. "వెలుగు సంబంధులకంటె ఈ లోక సంబంధులు తరతరములను బట్టి చూడగా యుక్తి పరులైయున్నారు." ఇంకో విధంగా చెప్పాలంటే, భక్తి పరులు భక్తి కార్యాలకు తమ డబ్బును వినియోగించుకొనడం కంటే భక్తిహీనులు తమ భక్తిహీనమైన కార్యాలకు డబ్బును వినియోగించుకొనడంలో చాల తెలివిగా ఉంటారు.

యథార్థ వంతుడు కాని గృహనిర్వాహకుడు ధనంతో స్నేహితులను కూర్చుకున్నాడు. "అన్యాయపు సిరివలన మీకు స్నేహితులను సంపాదించుకొనుడి;[32] ఎందుకనగా ఆ సిరి మిమ్మును వదలిపోవునప్పుడు వారు నిత్యమైన నివాసములలో మిమ్మును చేర్చుకొందురని మీతో చెప్పుచున్నాను" (9 వ.). ధనంతో స్నేహితులనుగా చేసికొనేది ప్రజల అవసరతలు తీర్చుటవలననే. ప్రభువైన యేసు మాట ప్రకారం యితరుల అక్కరలు తీర్చడం పరలోకమందు ధనం కూర్చుకొనడమును, భూమిమీద సహాయము పొందిన వారివలన ప్రేమపూర్వకమైన ఆహ్వానం పొందడమును జరుగుతుంది. ఇక్కడ పాఠం ప్రాథమికంగా లూకా 12:33లోని పాఠం వంటిదే. "మీకు కలిగిన వాటిని అమ్మి ధర్మము చేయుడి, పాతగిలని సంచులను పరలోకమందు అక్షయమైన ధనమును సంపాదించు కొనుడి ..."[33]

### నీతిగల గృహ నిర్వాహకత్వం (16:10-13)

మంచి గృహనిర్వాహకులు, ప్రత్యేకించి డబ్బు విషయములో న్యాయవంతులై యుండుడని హెచ్చరించడానికి క్రీస్తువారు మరల ఉపమానాన్ని ఉపయోగించారు (10-12 వచనాలు). ధనము యజమానిగా మారకుండునట్లు ఆయన హెచ్చరిక చేశారు (13 వ.; మత్తయి 6:24 చూడు). "పరిసయ్యుల పులిసిన పిండిని గూర్చి జాగ్రత్త పడుడి" అనే మాటలతో పరిచయం చేసి ఆయన తన బోధను కొనసాగించియుండేవాడే (లూకా 12:1), ఎందుకంటె, పరిసయ్యులు ధనాపేక్షపరులు (లూకా 16:14). దేవుని అంగీకారానికి ధనమే కాదనలేని రుజువు అనేది వారి భావన.[34]

## నరకమునుండి దూరంగా ఉండడానికి నాకొక కథ చెప్పు (లూకా 16:14-31)

ప్రభువైన యేసుకు లోకంలో డబ్బు ప్రాముఖ్యంకాదనేది విదితమే. "ధనాపేక్షగల పరిసయ్యులు ఈ మాటలన్నియు విని ఆయనను అపహసించు" చుండిరి (14 వ.).[35] NIVలో "పరిహాసము చేయుచుండిరి" అని ఉంది. మనుష్యుల యెదుట ప్రభువును వారు చులకన చేయ నిరీక్షించారు.

### ద్వేషంతో ఉన్న ధనవంతులు (16:15-18)

పరిసయ్యులను ఖండించుతూ ప్రభువు యిలా జవాబిచ్చారు:[36]

- మనుష్యుల యెదుట నీతిమంతులనిపించుకునే వారి ప్రయత్నాన్ని ఆయన ధిక్కరించారు.
- మనుష్యుల కట్టడలను విధులననుసరించి "రాజ్యములో బలవంతగా" చొరబడుతున్నందుకు ఆయన వారిని ఖండించారు (16 వ.).[37]
- నాశనములేని దేవుని వాక్యమునకు కాక మానవ పారంపర్యాచారాలకు వారిచ్చే ప్రాధాన్యతకు ఆయన వారిని గద్దించారు (17, 18 వచనాలు).[38]

### ధనవంతుడు పాతాళములో (16:19-31)

ఆయన వారిని ఖండించడంతో ఒక కథను చెప్పారు. యథార్థవంతుడు కాని గృహనిర్వాహకుని ఉపమానం ధనాపేక్షులను కలతపరచినట్టయితే, ఈ ఉదాహరణతో వారు రెండంతలు కలతపరచబడియుంటారు. అది నశించిపోయిన ధనవంతుని గూర్చినదే.

లూకా 16:19-31ని సహజముగా "ధనవంతుడు,[39] లాజరు కథ" అని సాధారణంగా పిలుస్తారు. అది గృహనిర్వాహకత్వపు పరీక్షలో నెగ్గని ధనవంతుని కథయైయుంది. లాజరు అనే భిక్షగానికి సహాయపడగల తన అవకాశాన్ని అతడు సద్వినియోగం చేసికోలేక

పోయాడు.[40] ఆ దరిద్రుడు చనిపోయినప్పుడు, "అబ్రాహాము రొమ్మును" ఆనుకొనుటకు కొనిపోబడ్డాడు (22 వ.); అయితే ధనవంతుడు చనిపోయినప్పుడు, "యాతనలో" తన్ను తాను కనుగొన్నాడు (23 వ.).

తన అయిదుగురు సహోదరులను హెచ్చరించడానికి లాజరును పంపునట్టు ధన వంతుడు బతిమాలాడు, కాని వారితో "మోషేయు ప్రవక్తలును" ఉన్నట్టును "మోషేయు ప్రవక్తలును (చెప్పిన మాటలు) వారు విననియెడల మృతులలోనుండి ఒకడు లేచినను వారు నమ్మరు" అని అతనికి చెప్పారు (29, 31 వచనాలు). ఆ మాటలు పరిసయ్యులకు ప్రత్యేకమైన వర్తింపు కలిగియున్నాయి. ప్రభువైన యేసును గూర్చి సాక్ష్యమిచ్చే మోషేయు ప్రవక్తల రచనలు వారియొద్ద ఉన్నాయి (లూకా 24:44), కాని వారి మాటలు వినడానికి వీరు నిరాకరించారు. గనుక చనిపోయినవాడు లేచివచ్చినా ఆలాటివారు నమ్మరు (లూకా 7:11–17; 8:41–56; యోహాను 11:1–53; 12:9–11లను కూడా చూడు). వాస్తవంగా, తరువాత ప్రభువు మృతులలోనుండి లేచినప్పుడు సయితం వారు నమ్మకపోయారు (మత్తయి 28:11–15; అపొ. 4:1–22).

లూకా 16:19–13[41]లో గుప్తమైయున్న సంగతులను యిష్టపడని కొందరు "ఉపమానం" అనే మాటను పట్టుకొని, ఈ వివరణను కట్టుకథకంటెను కొంచెం ఎక్కువైనదని తలంచనారంభించారు ఈ వాస్తవాలను మనస్సులో ఉంచుకో:

(1) ఈ కథకు బైబిలు ఉపమానమనలేదు. ఇది ఉపమానమే అయ్యుంటే, అది ప్రధాన పాత్ర పేరు (లాజరు) మాత్రమే యిచ్చి యుండేది. అంతేకాదు, అది ఉపమానమే అయ్యుంటే, ప్రభువు శ్రోతలు అనుదిన జీవిత అనుభవాలకు సంబంధించినదిగా ఉండేది. సువార్త రచనలలో "ఉపమానం" అనే పదం తరచుగా పట్టింపు లేకుండ వినియోగింప బడిందని అనుకున్నాం; కొన్ని సార్లు అది ఉదాహరణకంటె కొంచెం అధికమైన అర్థం యిస్తుంది (లూకా 14:7–10 చూడు). గనుక, అది మనం పెట్టే పేరే, ప్రభువు పెట్టింది కాదని జ్ఞాపకమున్నంతవరకు ధనవంతుడు, లాజరు కథను ఉపమానమన్నా వచ్చిన తంటా ఏమీ లేదు.

(2) ఈ కథను మనం ఉపమానమని పిలిచినా, దీన్ని కట్టుకథగా భావించము. J. W. McGarvey యిలా వ్యాఖ్యానించాడు: "గమనించవలసిందేమంటే, నిజముగాని లేక కల్పితమైన ఉపమానాలను యేసు ఎన్నడే పరిచయం చేయలేదు సరిగదా, సృష్టియొక్క గమనాన్ని గాని లేక క్రమాన్ని గాని ఆయన ఎక్కడను ఉల్లంఘించలేదు."[42] మరణా నంతరం ఆత్మల పరిస్థితిని లూకా 16:19–31 దృశ్యాలు ఖచ్చితంగా వర్ణించాయి అనడానికి ఏ సందేహములేదు: అంటే, నశించినవారికి శాపగ్రస్తమైన స్థితి, రక్షింపబడిన వారి ధన్యమైన స్థితిని అందు వర్ణించబడింది.[43] శాశ్వతంగా ఉన్నవాడుగా (యోహాను 1:1, 2, 14), "ప్రభువైన యేసు ఒక్కడే భూమిమీద మరణానంతరపు సంగతులను తెలుపగలరు."[44]

## ముగింపు

ఈ పాఠాలను వ్యక్తిగతంగా మనం వర్తింపజేసికొన్నట్టయితే, ఆచరణకు

అనుగుణ్యంగా అవి మనపై ప్రభావము కనుపరచగలవు. ఉదాహరణకు, యింతకు ముందెన్నడు ఆహ్వానింపతలంచని మనుష్యులను మన యిండ్లకు ఆహ్వానించవచ్చు – ప్రత్యుపకారం చేయలేని వారిని ఆహ్వానింప కోరవచ్చు. ప్రభువైన యేసువలె నేను పాపుల స్నేహితుడనా? ఈ వారంలో పరిచయం చేసికొనడానికి ఎవనినైనా సంధింపవచ్చు.[45] ఏదీ చేయకుంటే, ఆహ్వానాన్ని నిర్లక్ష్య పెట్టిన ఉపమానం (లూకా 14:16–24) – "ప్రభువు ఆహ్వానాన్ని నేను అంగీకరించానా?" అని ప్రశ్నించుకొనేలా చేయవచ్చు. "చనిపోడానికి నేను సిద్ధంగా ఉన్నానా?" అనే ఆత్మ పరిశోధనా ప్రశ్న ధనవంతుడు, లాజరు కథ మనలను ప్రేరేపించవచ్చు.

## నోట్సు

ప్రసంగ అవకాశాలున్న లేఖన భాగాలు:

**లూకా 14**

నిర్లక్ష్యపెట్టిన ఆహ్వానము (లూకా 14:16–24) ప్రభువును వెంబడించడంలో సాకులు చెప్పేవారిని గూర్చి ప్రసంగించవచ్చు. సాకు అంటే, "హేతువు అబద్ధంతో కప్పబడింది" అని ఒక వ్యక్తి అన్నాడు.[46]

**లూకా 15**

లూకా 15 మీద అనేక ప్రసంగాలు చేశారు. "ఇంటిని గూర్చిన జ్ఞాపకాలు" అనే నా ప్రసంగం అక్టోబరు 1997 ట్రూత్ ఫర్ టుడేలో ఉంది. ఈ అధ్యాయం మీద ప్రసంగించేటప్పుడు, యింటివద్ద "తప్పిపోయిన కుమారుని" గూర్చి ప్రసంగించడం మానకు.

**లూకా 16**

ధనవంతుడు, లాజరు కథ ప్రసంగీకులను ఆకర్షించింది. "నరకమునుండి ఉత్తరము" అనే ప్రసంగాన్ని చేశాను. "మృతులు ఎక్కడున్నారు?" అనే విధానంలో కూడా దీన్ని చేయవచ్చు. "మూడు కార్యములలో, విజయము విపత్తు" అనే ప్రసంగాన్ని నీలా ప్రోయర్ చేశాడు.[47] ధనవంతుడు లాజరు జీవితాలలోని తారతమ్యం: ధనవంతుడు జయభేరి మ్రోగించినప్పుడు, లాజరు శ్రమ అనుభవించాడు; రెండవ కార్యం: ఇద్దరి సమాధి కార్యక్రమములను ఊహించు: ధనవంతుడు ఎంతో పొగడ్తతో సమాధి చేయబడవచ్చు (ఘన విజయం) లాజరైతే అనామకుడుగా పాతిపెట్టబడవచ్చు (హెచ్చయిన విపత్తు). మూడవ కార్యం యిద్దరు అదృశ్యలోకంలోనికి వెళ్లుటను వివరిస్తుంది: కడకు లాజరు జయోత్సవంతో ఉండగా, ధనవంతుడు. విపత్తు నెదుర్కొన్నాడు ఇంతకు అవసరమయ్యింది మూడవదేనని ప్రోయర్ నొక్కి చెప్పాడు.

మూల్యాలను ఎంచడం, మంచి గృహనిర్వాహకుడుగా ఉండడం, వగైరా అంశాలను ప్రసంగించడానికి పై లేఖన భాగాలను ఉపయోగించవచ్చు.

---

సూచనలు

[1]ఉపమానమంటే భావం, ప్రభువు ఎందుకు ఉపమానాలను ఉపయోగించారో నీవు రివ్యూచేయవచ్చు. క్రీస్తు జీవితం, 3ను" చూడు. [2]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 175. [3]ఎన్ని ఉపమానాలు ఉపయోగించారనే భావం మీద పండితులకు భిన్నమైన అభిప్రాయాలున్నాయి. ఉపమానాల సంఖ్య ప్రాముఖ్యం కాదు. [4]ఒకటవ వచనం ప్రకారం, పరిసయ్యుల అధికారులలో ఒకని యింటికి భోజనం చేయడానికి ప్రభువు వెళ్లారు. పరిసయ్యులకు పొందికైన నిర్వహణలేదు. గనుక వారి నాయకులు ఉద్యోగాన్ని బట్టి కాదు, పలుకుబడిని బట్టియే. (J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* [Cincinnati: Standard Publishing Co., 1914], 492. [5]ఈ ఆహ్వానాన్ని ప్రభువు ఎందుకు అంగీకరించారో, "కాపరి యొక్క అక్కర" అనే పాఠం చూడు. [6]"dropsy" అనే ఆంగ్ల పదం "hudrop" అనే గ్రీకు పదం నుండి వచ్చింది. దాని నుండే "నీటికి" గ్రీకు పదం వచ్చింది. [7]దేహంలో నీరు ఉండడానికి మూత్రపిండాలు పనిచేయని కారణం కూడ అయ్యుండవచ్చు. (Charles B. Clayman, medical ed., *The American Medical Association Home Medical Encyclopedia,* vol. 1 [New York: Random House, 1989], s.v. "dropsy"). [8]కొన్ని ప్రాచీన ప్రతులలో "కుమారుడు" అని ఉంటే మరికొన్నింటిలో "గాడిద" అని ఉంది (KJVచూడు). NASB వారు "కుమారుడు" అనే పదాన్ని వాడారు. [9]బావి అని తర్జుమా చేయబడిన మాట "గుంట"అని కూడ అనవచ్చు. యోహాను 4:11, 12 యాకోబు "బావి" అనడానికి వాడిన పదం యిదే. [10]"వారిలో అందరు ముఖ్యమైన భోజన స్థలంలో ఉండాలని అనుకున్నారు."

[11]స్నేహితులను యిండ్లకు ఆహ్వానించడంలో ఏ సమస్యాలేదు. ప్రభువు మరియ మార్తల ఆతిథ్యానికి వెళ్లారు (లూకా 10:38). మన ఆతిథ్యం కేవలం తెలిసినవారికి మాత్రమే కాదు. ప్రత్యుపకారం చేయలేని వారికి కూడ. [12]"నీతిమంతుల పునరుత్థానము" అనే దాన్ని చూచి – రెండు పునరుత్థాలున్నాయని కొందరు భావించారు – అయితే వాస్తవానికి పునరుత్థానం ఒక్కటే (యోహాను 5:28, 29). లూకా 14:14లో పునరుత్థానమందు నీతిమంతులు మాత్రమే ఆశీర్వదింపబడతారని ప్రభువు తెలిపారు. [13]రాబోయే మెస్సీయ రాజ్యాన్ని గూర్చి యూదులు పలువిధములైన భావాలు కలిగియున్నారు. [14]ఈ ఉపమానం అనేక పేర్లతో సూచింపబడింది. [15]"బలవంతము" అని లూకా 14:23లో ఉపయోగింపబడిన పదం భౌతికమైన శక్తిని ఉపయోగించడాన్ని కాక బలీయమైన ఒప్పించడాన్ని సూచిస్తుంది. బలవంతులు ధనవంతులైనవారి యింటికి రావడానికి పేదలు తడబడతారు. [16]విజయోత్సవంతో యెరూషలేములో ప్రవేశించడంతో – ప్రభువు మరణానికి ముందు – ఈ ఉత్సాహము శిఖరాగ్రాన్ని అంటుకొంటుంది (మత్తయి 21:1–11). [17]లూకా 14:26ను మత్తయి 10:37తో పోల్చి చూడు. లూకా 14:27ను మత్తయి 10:38; 16:24; మార్కు 8:34; లూకా 9:23తోను పోల్చి చూడు. [18]ఈ ఉదాహరణలో ఎవరు శత్రువు అనే విషయం పట్టించుకోవద్దు. ఉపమానంలో గాని, ఉదాహరణలోగాని ప్రతి వివరము ఏదో అర్థమివ్వాలని చూడ కూడదు. [19]లూకా 12:33తో పోల్చు. తనతో ప్రయాణంచేసే వారు ధన సంపదలను వదులుకో వలసిందిగా ఆయన కోరారు. దానికి తోడు, తరువాత క్రైస్తవుల మీదికి వచ్చే హింస దృష్టిలో (అపొ. 8:1), తమ సొత్తు తీసివేయబడే అవకాశాన్ని కూడా ఎదుర్కోవలసి వస్తుంది. [20]లూకా 15:1, 2 లోకంతో తమ కార్యకలాపాలను సమర్థించుకునేవారు ఉపయోగించారు. ప్రభువు పాపులతో బసచేయడం వారు ఆత్మలను రక్షించడానికి మాత్రమే (లూకా 5:30–32). ఆయన వారితో ఉన్నారేగాని వారి పాపములలో పాల్గొన్నవారు కారు.

[21]తప్పిపోయిన గొర్రె ఉదాహరణను వేరే సందర్భంలో ప్రభువు ఉపయోగించారు (మత్తయి 18:12–14). [22]నిజంగా నీతిమంతుడెవడును లేనందునను (రోమా. 3:10), అందరు మారు మనస్సు పొందవలసియున్నందునను (అపొ. 17:30), లూకా 15:7లోని చివరి భాగము వ్యంగ్యార్థమునిస్తుంది. పరిసయ్యులు మారుమనస్సు అక్కరలేని నీతిమంతులని తలంచుకుంటారు (లూకా 18:9 చూడు). [23]ఆమె పోగొట్టుకున్న నాణెము దేనారమునకు సమానమైనది – ఒక దినపు కూలికి సమానమైనది. [24]"తప్పిపోయిన" అంటే పాపముతో కూడిన. నమ్మకాన్ని కోల్పోయిన అనేక భావాలు మన మనస్సులో ఉంటాయి. దానికి అసలైన అర్థం వ్యర్థముచేయు, దూబరాగా ఖర్చుచేయు అనేది. [25]"ఇంటి జ్ఞాపకాలు" ట్రూత్ ఫర్ టుడే (అక్టోబరు 1997) : 38–43లో వివరాలు చర్చింపబడ్డాయి. [26]John Franklin Carter, A *Layman's Harmony*

*of the Gospels* (Nashville: Broadman Press, 1961), 216. [27]ఈ "ఉపమానం" పై వివరాలకు "మిగిలిన కథ" అనే పాఠమును చూడు. [28]అన్యాయస్థుడైన గృహనిర్వాహకుడు (లూకా 16:8 చూడు). [29]పాపులతో పరిసయ్యులును, పాపులను దుర్మార్గులతో ఉండుటను గుర్తించినందున యేసు ఈ ఉదాహరణను ఉపయోగించియుండవచ్చు. [30]ఈ మనిషి పని సాధారణంగా బానిసలు చేస్తారు. అతడు పనినుండి తొలిగింపబడ్డాడంటే స్వతంత్రుడైయున్నట్టు సూచింపబడుతుంది.

[31]అన్యాయస్థుడైన ఆ గృహనిర్వాహకుడు యుక్తిగా ప్రవర్తించాడంటే–లోక జ్ఞానాన్ని వినియోగించాడన్న మాట (1 కొరింథీ. 1:20; యాకోబు 3:15 చూడు). [32]సహజంగా డబ్బులో మంచి లేదు, చెడ్డా లేదు. లూకా 16:9 దీనిని "అన్యాయపు సిరి" అని పిలిచింది ఎందుకంటె దానికొరకైన ప్రేమ అనేకులలో దుర్నీతిని పుట్టించింది (1 తిమోతి 6:10). [33]లూకా 12:33పై కామెంట్స్ చూడు. [34]"క్రీస్తు జీవితం, 5లో" మత్తయి 19:25 పై కామెంట్లను చూడు. [35]ఎగతాళి చేయ ప్రారంభించారు అని చెప్పవచ్చు, లూకా 23:35తో పోల్చి చూడు. [36]లూకా 16:15–18లోని క్రీస్తు మాటలు యితర స్థలాల్లో బైబిలు మాటల సంక్షిప్త భావనయై యుంది. [37]మలాకీనుండి వచ్చిన 400 సంవత్సరాల నిశ్శబ్దకాలాన్ని బాప్తిస్మమిచ్చు యోహాను విరిచి వేశాడు. ఆ యోహానుతో ప్రారంభమై – రాజ్యము సమీపమైయున్నదని సువార్త ప్రకటింపబడింది. దేవుని విధానాన్ని అంగీకరించి రాజ్య ప్రవేశాన్ని అంగీకరించడానికి బదులు, పరిసయ్యులు తమ చట్టాలను అమలు చేస్తూ బలవంతంగా దాన్ని పట్టుకోజూస్తున్నారు. అది అప్పుడు పనిచేయలేదు, అది యిప్పుడును పని చేయ నేరదు. [38]లూకా 16:17ను మత్తయి 5:18తోను, లూకా 16:18ని మత్తయి 5:31, 32తోను పోల్చి చూడు. పరిసయ్యులు తండ్రులను సన్మానించడమనే చట్టాన్ని తమ పారంపర్యాలతో పాడు చేశారు (మత్తయి 15:1–9). అంతే గాక వివాహము విషయంలో కూడ తమ పారంపర్యాలనే చట్టాలుగా నిలుపుతున్నారు. [39]ఉపమానంలో లాజరు పేరు చెప్పబడింది గాని ధనవంతుని పేరు చెప్పబడలేదు. [40]"నరకంనుండి ఉత్తరం" అనే దానిలో వివరంగా చూడు.

[41]మరణం తరువాత శిక్ష ఉండదనే వారికి – స్పృహ ఉండదని కూడ నమ్ముతారు. [42]McGarvey and Pendleton, 514. [43]"మరణించినవారు ఎక్కడ?" "క్రీస్తు జీవితం, 14"లో చర్చను చూడు. [44]Carter, 221. [45]ఆత్మలను క్రీస్తునొద్దకు ఎలా కనుగొని నడిపించాలో బైబిలు తరగతిలో చెప్పుటకు ఈ వివరాలను ఉపయోగించవచ్చు. [46]Judsonia church of Christలో చేసిన ప్రసంగం. 26 అక్టోబరు 1999. [47]Brown Trail church of Christలో చేసిన ప్రసంగం.